epaper.manachourasta.com

మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 173 | బుధవారం, 19 నవంబర్ 2025 | పేజీలు : 04



# 2వ దక్షిణాదిలో.. స్థానం

- నీటి నిల్వలో జనగామకు ప్రత్యేక అవార్డు
- దేశంలోని దక్షిణాది జిల్లాలోని ద్వితీయ స్థానం
- ఢిల్లీలో అవార్డు, ప్రశంస పత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జల్ సంచాయ్ జన్ భాగీధారీ' కార్యక్రమంలో సౌత్ జోన్‌లో జనగామ జిల్లాకి ద్వితీయ స్థానం దక్కింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. కోటి నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , డీఆర్డీవో పీడీ వసంత పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.





# మావోయిస్టులు జనంలోకి రావాలి

- హిడ్మా ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ తప్పనిసరి
- ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలి
- చాడ వెంకట్‌రెడ్డి పిలుపు

4





# ఉత్సాహంగా 2కే రన్

- మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు

**జనగామ, మన చౌరాస్తా:** విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్ జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త యువ వికసిత భారత్ అభియాన్' 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, పౌరులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. నెహ్రూపార్క్ నుంచి బస్టాండ్ వరకు జాతీయ జెండాలను, మత్తు నిర్మూలన అవగాహన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన చేద్దామంటూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నినాదాలు చేశారు. వందాలాది సంఖ్యలో తరలివచ్చిన యువత బస్టాండ్ కూడలి వద్ద మత్తుకు వ్యతిరేకంగా తమని, తమ కుటుంబాలని, మిత్రులను, బంధువులను, సమాజాన్ని




కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ అస్థిత్వానికి, అభివృద్ధికి యువతే మూలమని, వారే భవిష్యత్తులో దేశాన్ని సమాజాన్ని నడిపించేవారిని, మన దేశాన్ని అణిచివేయాలని విదేశీ సంస్థలు కుట్రపూరితంగా అనేక రూపాల్లో మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నాయన్నారు. ఈ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొని నషా ముక్త భారత్ ని సాదిద్దామని అన్నారు. అందులో భాగంగా నేడు నషాముక్త యువ వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్వాహకుడు డా.మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ప్రతీ కళాశాలలు, విద్యాలయాల్లో నషాముక్త భారత్ కార్యక్రమాలు చేపట్టి యువతలో డ్రగ్స్, మత్తుపదార్థాల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం మత్తుపదార్థాల నిషేధం, అక్రమ విక్రయాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంబటి బాలరాజు, జిల్లా సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, దేశు రాథోడ్, శ్రీనివాస్, ఇట్టబోయిన రాజు, రాంబాబు, మధు, వేణుగోపాల్, అరుణ్ కుమార్, రాజు, సాయి సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి సూచించారు. మంగళవారం జనగామ కలెక్టర్ ఆదేశాలతో స్థానిక ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ ( ఎన్ఎంబీఏ) కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తుతో పాటు తన భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత యువత చేతుల్లోనే ఉందన్నారు. మీ భవిష్యత్తుకు మీరే బాధ్యులని మీ భవిష్యత్తు ఎలా కావాలంటే అలా తీర్చిదిద్దుకునే అవకాశం మీ చేతిలోనే ఉందన్నారు. విద్యతోనే విజ్ఞానం వస్తుందని చదువుకునే వయసులో భావితారాలకు ఆదర్శంగా నిలిచేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వరుధిని, తిరుమలేష్, గణేష్, రజిత, ప్రియదర్శిని, ముక్తాదిర్, రేఖ, కరుణాకర్, సేవా, నాగేందర్, నీతా, సబిహా బేగం, సమ్మయ్య, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.




# మల్లన్న కల్యాణ ఏర్పాట్లు పరిశీలన

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు గురించి సిద్దిపేట జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల అధికారులు మంగళవారం పరిశీలించారు. క్యూ కాంప్లెక్స్, 50 గదుల ధర్మశాల, కల్యాణ వేదిక ప్రాంతాలను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.



# మంత్రి సురేఖకు కృతజ్ఞతలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కొండా సురేఖ, జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొమురవెల్లి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ నెలకొని ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. వాటిని పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని వివరించారు. కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, కొమరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజ్, మండల సెక్రెటరీ సార్ల లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏర్పుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు గుండ మహేష్, మండల సెక్రటరీలు ఉప్పల వంశీ, ఇనిశెట్టి కిరణ్, మండల సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్ కోయడ ప్రశాంత్, కొమురవెల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గౌదల నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబానికి పరామర్శ

**చేర్యాల, మన చౌరాస్తా :** మండలంలోని కాశే గుడిసెల గ్రామానికి చెందిన షేక్ మదర్ (32) నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబం జీవనం కోసం 10 సంవత్సరాల క్రితం దుబాయి కి వెళ్లి అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల దుబాయిలోనే ఓ అస్పత్రి లో గుండె శాస్త్ర చికిత్స వైద్యం తీసుకున్న అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మదర్ శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మురవి ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మదర్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ధైర్యాన్ని చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మదర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రవర్తణ మారకుంటే కఠిన చర్యలు

## రౌడీషీటర్లకు సీఐ అబ్బయ్య కౌన్సెలింగ్

**బచ్చనపేట, మన చౌరాస్తా :** రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకోక కఠిన చర్యలు తప్పవని బచ్చన్నపేట సీఐ అబ్బయ్య హెచ్చరించారు. బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ పర్యవేక్షణలో ఈ కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. రౌడీషీటర్ల నేర చరిత్ర, పెండింగ్‌లో ఉన్న కేసులు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ పరిస్థితులు వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. ఇకపై ఎలాంటి నేరంలోనూ తలదూర్చరాదని వారికి సూచించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట్ ఎస్సై హమీద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# మత్స్యకారుల ఉపాధిపై ప్రత్యేక దృష్టి

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మత్స్యకారుల ఉపాధి కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం లింగాలఘణపురం మండలం నవాబ్ రిజర్వాయర్, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్లలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేశారు. అంతకుముందు నవాబ్ పేటలోని కోదండ రామస్వామి ఆలయాన్ని సందర్శించి రాములవారిని వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి 1కోటి 3లక్షల ప్రతిపాదనల పురోగతి పై ఆలయ ఈవో తో చర్చించారు. కోదండరామస్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధిక రిజర్వాయర్లు ఉన్నాయని వాటిల్లో చేపల పెంపకానికి అనువుగా ఉంటాయని ఈ అవకాశాలను మత్స్య సహకార సంఘాలు, మాదిరాజ్, గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్య కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చాలనే ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక ముదిరాజ్, గంగపుత్ర, మత్స్య సహకార సంఘాల సభ్యులే పెంపకాన్ని చేపట్టాలని కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల నష్ట పోతారని సూచించారు. సంఘంలోని సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా అధిక లాభాలను పొందుతారని అన్నారు. అశ్వరావుపల్లి గ్రామానికి అన్ని వైపులా బిటీ రోడ్లు మంజూరు అయ్యాయాని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో, నాపై ఉన్న గౌరవంతో అత్యధికంగా 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆ పనులన్నీ కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో ఉన్న పాలకులు ఏ రకమైన అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికి పాటుపడే వారినే గెలిపించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఇప్పటికే చాలా నష్ట పోయమని, ఆ నష్టాన్ని నేను పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అందుకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో గోపీరాం, జనగామ మార్కెట్ వైస్ కొల్లూరి శివకుమార్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ లబ్ధిదారుడికి రూ.5 వేల నజరానా

లింగాలఘణపురం : జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నవాబ్ పేటలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి కావడంతో ఇంటి యజమానిని అభినందించి రూ.5 వేలు బహుమానంగా అందజేశారు.

# పేలిన గ్యాస్ సిలిండర్

## ఆరుగురికి తీవ్ర గాయాలు

**చేర్యాల, మన చౌరాస్తా :** గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఆకునూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ గ్యాస్ ముట్టిస్తున్న సందర్భంగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారి మంటలు అంటుకొని ఇంట్లో ఉన్న భాస్కర్ తో పాటు తండ్రి అయ్యాలం, భార్య కావ్య, ముగ్గురు కుమార్తెలు ప్రణవి,కృతిక,హర్షిని లకు తీవ్ర గాయాలు కావడంతో పాటు మంటలు చెలరేగుతూ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. గాయాలైన వారిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తీసుకురాగా చికిత్స నిమిత్తం సిద్ధిపేటకు తరలించగా ఏరియా ఆసుపత్రి వారి సూచన మేరకు హైదరాబాదుకు తరలించారు. వారిని హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న చేర్యాల సిఐ లక్కేపురం శ్రీను, ఎస్సై వేముల నవీన్ లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి వారికి చికిత్స అందించడంతో పాటు నష్టపరిహారాన్ని వచ్చే విధంగా ప్రయత్నించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు.



# సోమన్న ఆలయంలో మాస కళ్యాణం



**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో మంగళవారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ,అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి**




**చేర్యాల, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లగీత తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మహాసభ చేర్యాలలోని షాదిఖానా లో సంఘం జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బూడిది గోపి మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలకులు కల్లుగీత వృత్తిని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఈ రెండు సంవత్సరాల కాలంలో గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకపోవడం దారుణమని అన్నారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం కోసం ఈనెల 28,29,30 తేదీలలో సూర్యపేట పట్టణంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామని, 28వ తేదీన జరిగే గీతన్న రణభేరి భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా కల్లుగీత కార్మికులు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోహెడ కొమురయ్య, బండకింది అరుణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనగొని నర్సింలు, పచ్చిమట్ల రవీందర్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి లింగం,ఆకుల కనకయ్య, పల్లిపాటి కనక గౌడ్, కోల సత్తయ్య, రణం వెంకటేశ్వర్లు,మంద శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ హన్మండ్ల కాడి నవీన్, వివిధ గ్రామాల సొసైటీల అధ్యక్షులు TFT బాద్యులు కొయ్యడ బాలయ్య, అంబాల బుచ్చిరాములు, బందారం కనకబ్రం,గుడాల గణేష్,కొయ్యడ మల్లేశం,సుంకరి నర్సయ్య, తాళ్ళపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు జనంలోకి రావాలి

- హిడ్మా ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ తప్పనిసరి
- ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలి
- చాడ వెంకట్‌రెడ్డి పిలుపు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** సీపీఐ శతాబ్ది ఉత్సవాల బస్సు యాత్ర మంగళవారం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో ఘనంగా సాగింది. ప్రముఖ ప్రజాకళాకారుడు పల్లె నర్సింహ పాడిన విప్లవ గీతాలు, బల్లడ్లు ప్రజలను ఉత్సాహపరిచాయి. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకమని, దీనిపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అడవి ప్రాంతాల్లో సాయుధ దళాల చర్యలను పెంచుతూ, కార్పొరేట్ ప్రయోజనాల కోసం నేల, నీరు, అడవి సంపదను మాఫియా చేతుల్లోకి నెట్టేస్తోందని ఆయన ఆరోపించారు.

## మతం పేరుతో రాజకీయాలు

బీజేపీ దేశంలో మతం పేరుతో విభజన, అసహనం పెంచుతూ ప్రజల మధ్య గోడలు కట్టేందుకు ప్రయత్నిస్తోందని చాడ విమర్శించారు. "మతం పేరుతో మరణహోమం సృష్టించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. వామపక్షాల ఐక్యత కాలం చెల్లినది కాదని, ఈ రోజుల్లోనే అత్యవసరమైందని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, కార్మిక -కర్షక వర్గాల హక్కులను రక్షించాలంటే ఎర్రజెండా పార్టీలన్నీ కలిసి నడిచే అవశ్యకత ఉందన్నారు.

## మావోయిస్టులు ప్రజల్లోకి రావాలి

ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు కూడా తమ పోరాట రూపాన్ని మార్చుకొని ప్రజా సమస్యలతో మమేకమవుతూ, జనజీవన స్రవంతిలో కలవాల్సిన అవసరం ఉందని చాడ సూచించారు. 'ఆదివాసీలు, నిరుపేదలు, అణగారినవారి కోసం నిజమైన ప్రజా పోరాటం చేసే వేదిక ఎర్రజెండాలదే. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు దిశగా రాజకీయ ప్రస్థానం బలపడాలి' అని అన్నారు. విద్యార్థుల ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన వర్కర్లు, ఆశ కార్మికుల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస్, కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు మారుపాక అనిల్, మణికంఠరెడ్డి, ఆదరి శ్రీనివాస్, ఊట్కూరి రాములు, మంచాల రమాదేవి, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అధికారి తప్పనిసరిగా

# ఫీల్డ్ విజిట్ చేయాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** పల్లెకు అనుబంధంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ ప్రతి అధికారి తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలి అని హనుమకొండ డిపిఓ లక్ష్మీ రమాకాంత్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఇటీవలే నూతనంగా నియమించబడ్డ ఎంపీ ఓల క్షేత్ర సందర్శనము ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తాను చేస్తున్న సంస్థ పట్ల అవగాహనతో పాటు సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉండాలి అంటే తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఎంపీ ఓలు గ్రామంలో పన్నుల వసూలు, త్రాగునీటి సంరక్షణ, పంచాయతీ కార్మికుల విధుల నిర్వహణ మొదలగు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల డీఎల్పిఓ రవిబాబు, ఎంపీ ఓలు మార్గవి, యోగిత, ఈవో పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన కాంగ్రెస్

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**వరంగల్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంటా దాకా అన్నీ సమస్యలేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మంగళవారం నాడు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ని హరీశ్ రావు సందర్శించారు. పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీనైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా..? అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు.





## సహకార వ్యవస్థలో మార్పులు రావాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** నేటి ఆధునిక కాలంలో పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా సహకార వ్యాపార రంగంలో సమూల మార్పులు రావాలి అని ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని స్వకృషి మహిళా డైరీలో 72వ సహకార వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఖండాంతర కీర్తిని గడించిన ముల్కనూర్ మహిళా డైరీ నేటి ప్రపంచంలో కొత్తగా టెక్నాలజీ సహకారంతో ఏర్పాటు అవుతున్న ఇతర డైరీలకు పోటీని ఇస్తూ ప్రతి సభ్యుడు సంక్షేమం కోసం కృషి చేసే విధంగా ఆలోచనలో పని విధానంలో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జిఎం భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా కూన యాదగిరి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన కూన యాదగిరి బుధవారం నాడు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడం జరిగింది. ప్రస్తుతం వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న యాదగిరి 1998 బ్యాచ్కి చెందిన కానిస్టేబుల్. 26 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నో రివార్డులు అవార్డులు అందుకున్నారు. నిరుపేద కుటుంబం నుంచి ఉద్యోగం సాధించి నేడు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడం పట్ల స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్




**హనుమకొండ, మన చౌరాస్తా :** యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో నూతంగా ప్రవేశం పొందిన యం. బి. బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సీనియర్ల మధ్య స్నేహపూర్వకమైన వుండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులు నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని, అలాకాకుండా ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని, ముఖ్యంగా ర్యాగింగ్‌కు పాల్పడితే ఆరు నెల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడుతుందని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు గాని లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యం వుంచబడుతుందని సీపీ తెలిపారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డా. హరిచంద్ర రెడ్డి మట్టెవాడ ఇన్స్‌స్పెక్టర్ కరుణాకర్తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.